మాజీ సర్పంచులు ముందస్తు అరెస్టు

అరెస్టు అయిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 9 : తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిలుపు మేరకు సెక్రటేరియేట్ వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వివరాల ప్రకారం.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులుగా ఎన్నికై గ్రామాల్లో అభివృద్ధి కోసం చేసిన వివిధ పనుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగితే బడ్జెట్ రిలీజ్ కాలేదంటూ రెండేండ్లుగా కాలయాపన చేసి అసెంబ్లీ ఎన్నికల కోడ్‌తో బిల్లులు ఆపేశారు. ఎన్నికల్లో ప్రభుత్వాలు మారడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల చేస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం కొలువుదీరి సంవత్సరం పూర్తవుతున్న తమబిల్లుల గురించి ఎవరుపట్టించుకోవడం లేదని తామంతా బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులుగా ఉన్నందుకే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన చెందారు. పదవికాలం పూర్తై ఏడాదైనా ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని, అందుకే సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిలుపుతో చలో సెక్రటేరియేట్ కార్యక్రమం చేపట్టామన్నారు. కానీ పోలీసులు మమ్ములను ముందస్తు అరెస్టు అంటూ సెక్రటేరియేట్‌కు వెళ్లకుండా స్టేషన్‌లోకి తీసుకొచ్చి పెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులో బీఆర్ఎస్ మాజీ సర్పంచులు మన్యపురెడ్డి, సత్యనారాయణరెడ్డి, పెద్దాపూర్ రాములు, అవురా శిల్లి శేఖర్ పాల్గొన్నారు.

వేరుశనగ పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

లింగాల, డిసెంబర్ 9 : యాసంగిలో సాగుచేసే శివ వేరు శనగ పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఈవో భర తకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని రాయవరం శివారులో సాగుచేసే శివ వేరు శనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వాతావరణం దృష్ట్యా వేరు శనగ పంటలకు లద్దెపురుగు ఆశించి నష్ట పరుస్తోందన్నారు. అందువల్ల లద్దె పురుగు నివారణకు స్పైనోసాడ్ 60మీ.లీ ఎకరాకు సాయంత్రం వేళల్లో పిచికారీ చేసుకోవాలన్నారు. మచ్చ తెగుళ్లు ఉన్నందున టెబుకెన జోల్ 250 మి.లీటర్లు ఎకరాకు, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. దోమ ఉన్నందున లెన్సార్‌గోల్డ్ 300గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఊడలు దిగే సమయంలో 200 కిలోలు జిప్సం చల్లుకుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపిసాగర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బిజినేపల్లి, డిసెంబర్ 9:మండలకేంద్రానికి చెందిన పుల్లయ్య మృతి చెందడంతో మాజీరైతు బంధుసమితి మండలఅధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి రూ.5వేలు అందజేశారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, శ్రీ మహమ్మద్ అబ్దుల్ అలీం తండ్రి మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం. వయస్సు 50 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసం ఇం.నెం.13-114/7, స్నేహపురి కాలనీ, నాగర్‌కర్నూల్ టౌన్ మరియు జిల్లా వారు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో గల భూమి సర్వే నెంబర్ (363/అ) లో గల ప్లాట్ నెంబర్ (16) ప్లాటు మొత్తం వైశాల్యం (222.22) చ. గజములు. ఇందుకు సమానమగు (185.80) చ.మీటర్లు గల ప్లాటును ఇదే నాగర్‌కర్నూల్ టౌన్ వాస్తవ్యులైన శ్రీ మహమ్మద్ రఫీ తండ్రి మహమ్మద్ అహమద్ గాలి నుండి తేదీ 18-08-1998 రోజున డాక్యుమెంట్ నెం.3719/1998 నాగర్‌కర్నూల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ద్వారా కొనుగోలు చేసి, అట్టి మొత్తం వైశాల్యంలో గృహము నిర్మించుకున్నాడు. జిట్టి గృహము పైన ఋణము పొందుటకై Asset Management Hub. A.P.G.V.B. నాగర్‌కర్నూల్ బ్రాంచ్ నందు ఋణ మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్నాడు. పైన తెలిపిన సదరు వ్యక్తియగు శ్రీ మహమ్మద్ అలీం గారు కొనుగోలు చేయబడిన స్థలంనకు చెందిన డాక్యుమెంట్ నెం.3719/1998 గల దానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెం.792/1997, తేదీ 20-03-1997 నాటి గల అసలు డాక్యుమెంట్ పోయినది. అందువలన సదరు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఆధారంతో బ్యాంకు వారు ఋణం మంజూరు చేయుచున్నారు ఒకవేళ సదరు డాక్యుమెంట్ యొక్క అసలు డాక్యుమెంట్ ఎవరైనా కలిగియున్నచో ఈ ప్రచురణ తేదీ (3) రోజులలోపు ఈ దిగువ సంతకం దారుని వద్ద సంప్రదించగలరు. లేనిచో అట్టి తర్వాత ఎలాంటి అభ్యంతరం రాని యెడల పై సదరు వ్యక్తి అయిన మహమ్మద్ అలీం గారికి రుణ మంజూరు ప్రక్రియను బ్యాంకు వారు చేపట్టబడును.

ఎ. పర్వత్ రెడ్డి. బి.కామ్, ఎల్.ఎల్.బి., న్యాయవాది, ఇం.నెం.15-121/4/D, నాగర్‌కర్నూల్ టౌన్ & జిల్లా. సెల్: 9441035280

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్

సవరణ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, 08-12-2024 (ఆదివారం) నాడు ప్రచురితమైన బంగారు ఆభరణముల వేలం తేదికి సంబంధించిన తేది: 22-12-2024 బదులుగా తేది: 27-12-2024 గా గమనించగలరు.
తేది:09-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.427 of 2022
Between
SHIRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
M. Suresh and others ... Opponents
To
NOTICE
1. M. Suresh, S/o M. Thirupathaiah, aged 26 years, Occ: Filed Officer at Bajaj Finance, Nagarkurnool town & Dist. R/o H.No.15-111-12A/1, Rahathnagar Colony, Nagarkurnool town & Dist.
2. M. Thirupathaiah S/o M. Mutyalu, aged 54 years, Occ: Driver - 2s (E.m.p I.d. 150272) O/o T.S.R.T.C at Nagarkurnool Bus Deport, R/o H.No.15-111-124/1, Rahathnagar colony, Nagarkurnool town & Dist.
3. Narayana S/o Hanmanthu, aged 52 Years, Occ:Driver-2s (E.m.p. I.d.151343) O/o T.S.R.T.C at Kollapur Bus Deport, Nagarkurnool Dist. R/o H.No.4-121, Gangaram (V), Bijinepally (M), Nagarkurnool Dist.
4. G. Shivashankar S/o G. Krishnaiah, aged 37 years, Occ: AR, SS Operator, (Emp I.d. 05106243), O/o T.S.S.P.D.C.L Tadoor (V&M), Nagarkurnool Dist. R/o H.No.3-5, Bijinepally (V&M), Nagarkurnool(D).
5. S. Srinivasulu S/o S. Balaiah, aged 49 years, Occ: Driver-2s (Emp. Id. No.150835), O/o T.S.R.T.C. Nagarkurnool (D), R/o 5-78, Gangaram (V), Bijinepally (M), Nagarkurnool (D) ...Opponents
Claim for Recovery of Rs: 3,34,601/- (Rupees Three lakhs Thirty Four thousand Six hundred and one only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.316 of 2024
Between
SHIRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
K. Suman Kumar and others ... Opponents
To
NOTICE
1. K. Suman Kumar, Venkateshwarlu, aged 40 years, Occ: Business, R/o H.No.16-14, Yerragadda, Nallavelli road, Nagarkurnool Town and Dist.,
2. K.Krishna Kumar, S/o Laxmaiah, aged 42 years, Occ: Rainbow Ready Made Shop, R/o H.No.C-502, Gundur of Kalwakurthy of Nagarkurnool Dist.,
3. Chithanuri Srinivasulu S/o C. Ramulu, aged 50 years, Occ: M/s Vasavi Ladies Corner, Nagarkurnool, R/o H.No.3-56, Wanapatla of Nallavelli road, Nagarkurnoo Town & Dist.,
4. S. Srinivasulu, S/o Balaiah, aged 52 years, Occ: RTC Driver No.25 (0227), RTC Bus Depot, Nagar kurnool, R/o H.No.5-78, Gangaram Vg., Bijinapally Mdl., Nagarkurnool Dist., ...Opponents 1 to 4
Claim for Recovery of Rs. 9,70,579/- (Rupees Nine Lakhs seventy thousands five hundred seventy nine only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **SIRAJ UNNISA** W/o **LATE ABDUL NABI**, Age 82 years, Occ: House wife, shall hence forth be known as **SIRAJ NABI** W/o **ABDUL NABI**, H.No. 2-73, Station Road, Kotha kota town(M), Wanaparthy Dist. Purpose of correction of Passport. Cell: 9440416680

WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

- **అదనపు కలెక్టర్ సీతారామారావు**

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 9 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులకు సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు సమస్యలను అదనపుకలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు అందజేశారు. పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో చంద్ర శేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జైలుశిక్ష

వంగూరు, డిసెంబర్ 9 : ఈ నెల 5న మండలంలోని హైదరా బాద్ -శ్రీశైలం ప్రధాన రహదారిపై శ్రీశైలం చౌరస్తా వద్ద పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీ చేపట్టారు. తాడూర్ మండలం సిర్సవాడకు చెందిన కేశవులు మద్యంతాగి మోటర్‌సైకిల్ నడుపుతూ పట్టుబడ్డాడు. కేసునమోదు చేసిన పోలీసులు సోమవారం కల్వకుర్తి మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా రెండు రోజులు జైలు శిక్షవిధించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎవ్వరైనా మద్యంతాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

ఇద్దరు పోకిరీలకు జైలుశిక్ష

అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 9 : స్కూల్ అమ్మాయిలను వేధిస్తున్న ఇద్దరు పోకిరీలపై సెకండ్ క్లాస్ న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఏఎస్పీ రామేశ్వర్ తెలిపారు. బిజినేపల్లిలో అమ్మాయిలను వేధిస్తున్న యువకులను షీటీం ఇన్‌చార్జి విజయలక్ష్మి, సిబ్బంది వెంకటయ్య రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేయగా సోమవారం స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్‌క్లాస్ న్యాయమూర్తి విచారించి ఆ ఇద్దరి యువకులకు ఏడురోజుల జైలుశిక్ష, రూ.2వేలు జరిమానా విధించారని తెలిపారు. ఎవ్వరైనా అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

చోరీ చేసిన నిందితుడి రిమాండ్

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 9 : గత నెలలో ఆదర్శనగర్‌లో చోరీ చేసిన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ పల్లె శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత నెల 22వ తేదీన పట్టణంలోని ఆదర్శనగర్‌లో చోరీకి గురైన 6 తులాల బంగారాన్ని పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నేరస్తుడైన వింధ్యాల రవీందర్(34), అలియాస్ దాసర్ల రవీందర్ డ్డి, అలియాస్ శ్రీను, వెంకట్‌రెడ్డి అతనిని పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టుచేసి, బంగారు ఆభరణాలను రికవరి చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారని తెలిపారు. నేరస్తుడు వృత్తిరీత్యా డ్రైవర్‌గా ఉంటూ విలాసాలకు అలవాటు పడి రాత్రి పూట తాళం వేసిన ఇండ్లను ఎంచుకొని దొంగతనాలను చేస్తూ ఉంటాడని, ఇతడిపై మరిన్ని పోలీసుస్టేషన్‌లో కేసులు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

బిజినేపల్లి, డిసెంబర్ 9 : రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడిన ఘటన మండలంలోని బిజినేపల్లి-పాలెం గ్రామాల మధ్య ఎస్సార్ పెట్రోల్‌బంక్ సమీపంలో సోమవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా ఘనపురం మండలం మానాజిపేటకు చెందిన కొండయ్య అత్తగారి ఊరైన మండలంలోని కొట్టాల్‌గడ్డకు చెందిన బిజినేపల్లి బస్టాండ్‌లో బస్సుదిగి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లికి చెందిన ఆంజనేయులు బైక్‌పై వెళ్తూ ఎస్సార్ పెట్రోల్ బంక్ సమీపంలో కొండయ్యను ఢీకొట్టింది. ప్రమాదంలో ఇరువురికి గాయాల య్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇచ్చి నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు.

బీటీరోడ్డు నాణ్యతగా చేపట్టాలి

కొల్లాపూర్, డిసెంబర్ 9 : ఎల్లూరు నుంచి బోడబండ మీదుగా నార్లాపూర్ వరకు వేసే బీటీరోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంఘం నాయకులు బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఎల్లూరు, బోడబండతండా, సున్నపుతండా, నార్లాపూర్‌లె వెళ్లేందుకు వేస్తున్న బీటీరోడ్డుపనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. వెంటనే రోడ్డుపనులు పూర్తిచేయాలని లేని యేడల ఆందోళన కార్యక్రమాలు చేపడు తామని హెచ్చరించారు.

12న వాహనాల వేలం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని అబ్కారీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వేలం నిర్వహించనున్నారని మద్యనిషేధఆబ్కారీ అధికారిణి గాయత్రి తెలిపారు. నాటుసారా, నల్లబెల్లం తరలిస్తూ పట్టుబడిన బోలేరో వాహనాన్ని వేలం వేస్తున్నట్లు వేలం పాటలో పాల్గొనువారు తగిన మోతాదులో ధరావత్ చెల్లించి పాల్గొనాలని సీఐ కల్యాణ్ పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

పూజలు నిర్వహిస్తున్న గురుస్వాములు

ఊర్కొండ, డిసెంబర్ 9 : భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. మండలంలోని ఇప్పపహాడ్‌లో సోమవారం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి నివాసంలో పడి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి శ్రీను, శేఖర్ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది అయ్యప్ప, హనుమాన్ స్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భజన కీర్తనలు ఆలపించారు.

గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- **అదనపు కలెక్టర్ దేవసహాయం**

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 9 : ఈనెల 15, 16వ తేదీల్లో జిల్లాలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపుకలెక్టర్ దేవసహాయం సూచించారు. సోమవారం తనచాంబర్‌లో గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై సమన్వయం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్-2 పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, జిరాక్స్ సెంటర్ల మూసివేత, స్ట్రాంగ్‌రూమ్ భద్రత ఏర్పాటు, అభ్యర్థులకు అవసర మైన రవాణా సదుపాయం, మంచినీటివసతి, నిరంతర విద్యుత్, పరీక్షా కేంద్రాల్లో వైద్యబృందాల ఏర్పాటు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్‌ల శిక్షణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జిల్లాలో 9,731 మంది అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు హాజరవుతున్నారని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసీల్దార్లు, డీఎం, విద్యుత్‌శాఖా ధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దేవసహాయం

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్యదర్శులు

పెంట్లవెల్లి, డిసెంబర్ 9 : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో దేవేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చాక కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిగడిచినా నేటివరకు సమస్యలను పట్టించుకోవడం వారు విమర్శించారు. నానారకాల సర్వేలతో పనిఒత్తిడి ఎక్కువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లసర్వే నుంచిమినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దామోదర్‌గౌడ్, శ్రావణ్, అశ్విని, గోపాల్, సాయి, గిరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

నేటితరం సాహిత్యాన్ని అధ్యయనం చేసుకోవాలి

- **ఎస్పీ గైక్వాడ్ వైభవ్**

ప్రతిఘటన ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ, కేవీపీఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 9 : నేటి సమకాలనీ పరిస్థితులపై రూపొందించబడిన ప్రతిఘటన మాస పత్రికను ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆవిష్కరించారు. కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పులి జాల పరుశరాములు మాట్లాడుతూ.. రాజ్యాంగ రక్షణ, దళితులు, బల హీన వర్గాల చట్టాలు, సమకాలిన పరిస్థితులు వంటి కీలక అంశాలతో ప్రతిఘటన మాసపత్రిక రూపొందిందని నేటి యువతరం పుస్తక పఠనశక్తిని పెంచుకోవాలన్నారు. సాహిత్యంతో సాన్నిహిత్యం సమర్థవంతమైన మనుషులుగా తీర్చిదిద్దుతుందని యువతరం ఈ పత్రికను ఆదరించాలని అన్నారు. కేవీపీఎస్ చేపట్టిన ఉద్యమాలు, దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఘటన పత్రిక యువతరాన్ని సిద్ధం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, బత్తిని రాజు, శివుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బయోసైన్స్ టాలెంట్ టెస్ట్

టాలెంట్‌టెస్ట్ రాస్తున్న విద్యార్థులు

లింగాల, డిసెంబర్ 9 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్‌టెస్ట్‌లో లింగాల, అంబట్‌పల్లి ఉన్నత, కేజీబీవీ, సాంఘిక సంక్షేమ గురుకుల, బాలికల ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం కొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవశాస్త్ర ప్రతిభ పరీక్ష

కోడేరు డిసెంబర్ 9 : మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండలస్థాయి జీవశాస్త్ర ప్రతిభపరీక్షలు నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం సుధారాణి బహుమతులను ప్రదానం చేశారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 9 : మండలకేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణశెట్టి తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో విజేతలతో ఉపాధ్యాయులు

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పక్కాగా చేయాలి

- **ఈవో శ్రీనివాసరావు**

శ్రీశైలం, డిసెంబర్ 9 : శ్రీశైల మహా క్షేత్రంలో వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే యాత్రికులకు అవసరమయ్యే వసతులు ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు నిత్యం వేలాదిగా వచ్చే యాత్రికులతోపాటు కాలినడక భక్తులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అటవీప్రాంతంలో కూడా తగిన ఏర్పాట్లను చేయాల్సిందిగా సూచించారు. అటవీ అధికారులు సిబ్బందితో కలిసి కైలాసద్వారం, హఠకేశ్వరం, శిఖరం ప్రాంతాలను పర్యటించారు. అదేవిధంగా పాలధార, పంచధార వద్ద భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం తరపున పూర్తి సహాయ సహకారులు అందించనున్నట్లు చెప్పారు.ఈవో వెంట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుభాష్‌రెడ్డి, ఈఈ నర్సింహారెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు రక్త నమూనా సేకరణ

లింగాల, డిసెంబర్ 9 : మండలంలోని చెన్నంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఆర్‌బీఎస్‌కే సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త నమూనా సేకరణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ బీఎస్‌కే వైద్యాధికారిణి మహతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సతీశ్‌కుమార్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసి సంబురాలా..?

- **మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్లనర్సింహగౌడ్**

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 9 : ప్రజలను మోసం చేసి కాంగ్రెస్‌సర్కార్ ఏడాదిపాలన పూర్తైన సందర్భంగా సంబురాలు చేసుకుంటుందని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు సాధ్యంకానీ హామీలను ప్రజలకు ఇచ్చి మోసపూరితంగా గద్దెనెక్కి ప్రజలను ఇబ్బందిపాలు చేస్తున్నదని ఆయన అన్నారు. దీనికా సంబురాలు అని ఎద్దేవాచేశారు. మహిళలకు ఉచితబస్సుఅని పెట్టి మహిళలు ఒకరినొకరు బస్సుల్లో కొట్టుకునే స్థాయికి తీసుకొచ్చిండన్నారు. నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సంబురాలు అని తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను మార్పులు చేసి సోనియమ్మ నమూనా విగ్రహాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమీనోద్దీన్, కౌన్సెలర్లు రమేశ్‌రావు, శ్రీశైలం, ప్రవీణ్‌గౌడ్, కొర్ర వంశీనాయక్ పాల్గొన